ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

**పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి.

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది.

SUNDAY 1ST MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 328 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 01 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 328 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఇరాన్‌పై భీకర దాడి



- 200 ఫైటర్ జెట్లతో క్షిపణుల వర్షం 201 మంది మృతి
- విరుచుకుపడ్డ అమెరికా, ఇజ్రాయెల్
- టెహ్రాన్, ఇతర కీలక ప్రాంతాల్లో క్షిపణుల వర్షం
- 500 లక్ష్యాలపై ఏకకాలంలో దాడి
- స్కూలుపై క్షిపణి.. 85 మంది పిల్లల మృతి
- ఖమేనీ నివాసంపైనా దాడులు.. జాడ తెలియని నేత
- ఆయన అల్లుడు, కోడలు మృతిచెందినట్టు వార్తలు
- ఇరాన్ రక్షణ మంత్రి, సైన్యాధిపతి మృతి: ఇజ్రాయెల్
- ఇరాన్ ప్రతిదాడులు.. ఇజ్రాయెల్‌పైకి భారీగా క్షిపణులు
- యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ దేశాల్లోని
- అమెరికా స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతో దాడులు
- అబుధాబి, దుబాయ్‌లలో ఇద్దరి మృతి
- ఆపకపోతే తీవ్ర పరిణామాలు: ఇరాన్‌కు గల్ఫ్ హెచ్చరిక
- హార్ముజ్ జలసంధి మూసివేత.. సంక్షోభంలో వాణిజ్యం
- గల్ఫ్ గగనతలం మూసివేత.. స్తంభించిన విమానయానం
- దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకున్న వేల మంది
- చమురు ధరలకు రెక్కలు?

దుబాయ్/వాషింగ్టన్/టెల్ అవీవ్, ఫిబ్రవరి 28: (అక్షరం న్యూస్) పశ్చిమాసియాలో యుద్ధ భేరి మోగింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు ప్రారంభించాయి. పెద్ద సంఖ్యలో క్షిపణులతో విరుచుకుపడ్డాయి. యుద్ధ విమానాలతోనూ కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీనితో ఇరాన్ కూడా ప్రతిదాడులకు దిగింది. అటు ఇజ్రాయెల్‌పై, ఇటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై పెద్ద సంఖ్యలో క్షిపణులను, డ్రోన్లను ప్రయోగించింది. తమ దేశాల్లోని ప్రాంతాలపై ఇరాన్ దాడులను ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ, యూఏఈ తీవ్రంగా ఖండించాయి. ఇరాన్ దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాయి. దీనితో పశ్చిమాసియా ప్రాంతమంతా అట్టుడుకుతోంది. శనివారం రాత్రి కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు, యుద్ధ విమానాలతో దాడులు కొనసాగించడం.. అటు ఇరాన్ కూడా ఇ

మిగతా 2వ పేజీలో..



# 'గోదావరి జిల్లా'లో మరో బాణసంచా విషాదం

- 21మంది బుగ్గి
- 10 మందికి గాయాలు
- కాకినాడ జిల్లా వేట్లపాలెంలో భారీ విస్ఫోటం
- శివారు పొలాల మధ్య సూర్యశ్రీ ఫైర్ వర్క్స్
- సింగారమ్మ జాతర కోసం భారీగా ఆర్డర్
- తయారీ పనిలో నిమగ్నమైన కార్మికులు
- చిచ్చుబుడ్లలో మందు కూరుతుండగా నిప్పు
- నారబాంబులకు అంటుకొని వరుస పేలుళ్లు
- 8 కిలోమీటర్ల వరకూ వినిపించిన శబ్దం
- అర కిలోమీటరు ఎగిరి పడిన మృతదేహాలు
- గుర్తుపట్టలేనంతగా కాలి, ముక్కలైన శరీరాలు

మిగతా 2వ పేజీలో..

## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి28 తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట



మిగతా 2వ పేజీలో..

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు..నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి28 హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు

మిగతా 2వ పేజీలో..

# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు..

- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం



హైదరాబాద్,ఫిబ్రవరి28 జసీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి

మిగతా 2వ పేజీలో..

## అభివృద్ధి పనులు అనేవి నిరంతర ప్రక్రియ..

- పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం.
- 200 సంవత్సరాలు నిలిచిపోయేలా పనులు చేశాం.
- పూర్తికాని 5 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి.
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి.
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ములుగు ఫిబ్రవరి 28: గత నెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం పట్టుదలతో పనిచేయడం వల్లే విజయవం తమైందని, మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

మిగతా 2వ పేజీలో..

# ఇరాన్‌పై భీకర దాడి

➤ మొదటి పేజీ తరువాయి

గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడుతుంటంతో.. ఎప్పుడేం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. మరింత ఉధృతంగా దాడులు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు అమెరికా రక్షణ వర్గాలు శనివారం రాత్రి వెల్లడించాయి.

అటు చర్చలు అంటూనే ఇటు దాడులు..

ఇరాన్ అణుశుద్ధిని పూర్తిగా నిలిపివేయాలని, క్షిపణుల సామర్థ్యాన్ని తగ్గించుకోవాలని అమెరికా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇరాన్ ఒప్పందానికి రావాలని, లేకుంటే దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు హెచ్చరించారు కూడా. ఈ క్రమంలో ఒమన్ మధ్యవర్తిత్వంతో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఇరాన్–అమెరికా మధ్య మూడు దఫాలుగా చర్చలు కూడా జరిగాయి. గురువారం జరిగిన చర్చల అనంతరం అణుశుద్ధి విషయంలో ఇరాన్ దిగివస్తోందని, పశ్చిమాసియాలో పరిస్థితులు చక్కబడతాయని కూడా వార్తలు వెలువడ్డాయి. కానీ దీనిపై తాను అంత సంతృప్తిగా లేనని ట్రంప్ శుక్రవారం పేర్కొన్నారు. అన్నట్టుగానే శనివారం ఉదయమే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు 30 కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించాయి. ఇరాన్ క్షిపణి ప్రయోగ వ్యవస్థలు, మిలటరీ స్థావరాలతోపాటు ప్రభుత్వాధినేతలు, మిలటరీ ఉన్నతాధికారులు లక్ష్యంగా యుద్ధ విమానాలతోనూ ఏకకాలంలో దాడులు చేశాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో అమెరికా, 'ఆపరేషన్ లయన్ రోర్ (సింహ గర్జన)' పేరుతో ఇజ్రాయెల్ ఈ ఆపరేషన్ చేపట్టాయి. దీనితో ఇజ్రాయెల్‌తోపాటు పశ్చిమాసియాలోని అన్ని అమెరికా స్థావరాలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేపట్టింది.

## ఖమేనీ సురక్షితమే!

అమెరికా దాడికి దిగవచ్చనే అంచనాల మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీని ముందుగానే భద్రమైన రహస్య ప్రదేశానికి తరలించినట్టు ఆ దేశ అధికార వర్గాలు వెల్లడించాయి. అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కూడా సురక్షితంగానే ఉన్నట్టు తెలిపాయి. అయితే ఖమేనీ అల్లుడు, కోడలు మృతి చెందినట్టు పేర్కొన్నాయి. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్, ఐఆర్‌జీసీ మిలటరీ కమాండర్ మహమ్మద్ పాక్‌పోర్ మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. దీనిని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఖండించారు. తమ రక్షణ మంత్రి, ఉన్నతాధికారులు క్షేమంగా ఉన్నట్టు తెలిపారు.

## ఇరాన్ దాడులు ఆపకుంటే తీవ్ర పరిణామాలు: గల్ఫ్ దేశాల హెచ్చరిక

తమ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు తమ సార్వభౌమత్వాన్ని సవాలు చేయడమేనని ఖతార్, యూఏఈ, సౌదీ, బహ్రెయిన్ తదితర దేశాలు హెచ్చరించాయి. దాడులు ఆపకుంటే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పేర్కొన్నాయి. ఈ దేశాలన్నీ తమ గగనతలాన్ని మూసేశాయి. పరిస్థితి చక్కబడే వరకు పౌరులెవరూ ఇళ్లలోంచి బయటికి రావొద్దని హెచ్చరించాయి.

## వేదన కలిగించాయి: ఒమన్ మంత్రి

అమెరికా–ఇరాన్ మధ్య చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న ఒమన్ విదేశాంగ మంత్రి బద్ర్ అల్‌బుసైదీ తాజా పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మూడు దశలుగా ఈ చర్చలు జరిగాయి. అవి పురోగతిలో ఉన్నట్టు అల్‌బుసైదీ గురువారం ప్రకటించారు కూడా. ఇలాంటి సమయంలో అమెరికా దాడులు చేపట్టడం ఆవేదన కలిగించాయని ఆయన శనివారం పేర్కొన్నారు. చర్చలు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో అమెరికా దాడితో అంతా నిష్ఫలమైపోయిందని పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారకుండా అమెరికా వెంటనే దాడులు ఆపేయాలని అల్ బుసైదీ విజ్ఞప్తి చేశారు.

## ఒమన్‌పై దాడి చేయని ఇరాన్!

గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్‌లోని అన్ని అరబ్ దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలపై క్షిపణులు ప్రయోగించిన ఇరాన్.. ఒక్క ఒమన్‌పై మాత్రం ఎలాంటి దాడి చేయలేదు. చాలా కాలం నుంచి ఇరాన్‌కు, ఇతర దేశాలకు మధ్యవర్తిగా ఒమన్ కొనసాగుతోంది. ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న అమెరికా–ఇరాన్ చర్చల్లోనూ ఒమన్ మధ్యవర్తిగా ఉంది.

## హోర్ముజ్‌లో నిలిచిన రాకపోకలు

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిలో రాకపోకలపై ప్రభావం పడింది. జల సంధిలో ప్రయాణాలను నిలిపివేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించినట్టు వాణిజ్య నౌకలను నిర్వహించే సంస్థలు తెలిపాయి. దీనితో చమురు సహా ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడనుంది. అయితే జల సంధిని మూసివేస్తున్నట్టు ఇరాన్ అధికారికంగా ప్రకటించలేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి, అరేబియా సముద్ర ఉత్తర ప్రాంతానికి దూరంగా ఉండాలని అమెరికా రవాణా శాఖ వాణిజ్య నౌకలకు సూచనలు జారీ చేసింది. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లోని అమెరికా నౌకలకు కనీసం 30 నాటికల్ మైళ్లకుపైగా దూరంలో ఉండాలని, లేకుంటే శత్రునౌకలుగా భావించి, చర్యలు చేపట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

## ఖమేనీ నివాసానికి సమీపంలో పేలుడు

టెహ్రాన్‌లోని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ నివాసం, ప్రధాన కార్యాలయం సమీపంలోనే తొలి క్షిపణి దాడి జరిగింది. తర్వాత ఆ దేశ సైన్యం ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రధాన కార్యాలయానికి సమీపంలో భారీ పేలుళ్లు జరిగాయి. అనంతరం ఏకకాలంలో టెహ్రాన్‌లోని మరికొన్ని ప్రాంతాలతోపాటు కీలకమైన తబ్రిజ్, ఇస్ఫహాన్ పట్టణాలు, బుషెహర్, మినాబ్‌లలోని ఇరాన్ నౌకాదళ స్థావరాలు, మరికొన్ని చోట్ల కూడా భారీగా క్షిపణి దాడులు జరిగాయి. కీలకమైన చబహార్ పోర్టు వద్ద కూడా భారీగా పేలుళ్లు జరిగాయి. శనివారం ఉదయం కాసేపు దాడులు చేసి ఆపేసిన అమెరికా, ఇజ్రాయెల్ రాత్రికి మళ్లీ దాడులు ప్రారంభించాయి. ఇరాన్ మిలటరీ బలానికి కీలకమైన క్షిపణి ప్రయోగ వ్యవస్థలను ధ్వంసం చేయడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. కాగా, చరిత్రలోనే తొలిసారిగా ఒకేసారి 200 యుద్ధ విమానాలతో దాడులు చేశామని, 500కుపైగా లక్ష్యాలను ఛేదించామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, లాంఛర్లను ధ్వంసం చేసి.. తర్వాతి దాడులకు మార్గం సుగమం చేశామని తెలిపింది.

## పాఠశాలపై క్షిపణి దాడితో 85 మంది మృతి

ఇరాన్‌లోని మినాబ్‌లో బాలికల పాఠశాలపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో చిన్నారులు సహా 85 మంది మరణించినట్టుగా ఇరాన్‌కు చెందిన టాస్నిమ్ వార్తా సంస్థ ప్రకటించింది. మినాబ్‌లో ఇరాన్ కీలక మిలటరీ స్థావరం ఉంది. శనివారం ఉదయం దానిపై దాడి చేసిన ఇజ్రాయెల్.. క్షిపణి రక్షణ వ్యవస్థలు, రాడార్లను ధ్వంసం చేసింది. అయితే పాఠశాలపై దాడి అంశాన్ని పరిశీలిస్తున్నామని, సాధారణ పౌరులకు నష్టం జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని బలగాలకు సూచించామని యూఎస్ సెంట్రల్ కమాండ్ శనివారం రాత్రి వెల్లడించింది. ఇక అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ వ్యాప్తంగా 201 మంది చనిపోయారని, 747 మంది గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రిసెంట్ సొసైటీ ప్రకటించింది.

## సంయమనం పాటించండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో భారత్ స్పందించింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాలపై విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ, ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్‌తో జై శంకర్ ఫోన్లో మాట్లాడారు. సంయమనం పాటించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకుని, సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

# 'గోదావరి జిల్లా'లో మరో బాణసంచా విషాదం

➤ మొదటి పేజీ తరువాయి

పచ్చని పొలాల మధ్య విస్ఫోటాల చిచ్చు రేగింది. వేడుకల్లో వెలుగులు పంచే బాణసంచా... మరోసారి ప్రాణాలను పేల్చేసింది. గత దీపావళి ముందు జరిగిన ఘోరం మరువక ముందే... 'గోదావరి జిల్లా'లో మరో పెను విషాదం చోటు చేసుకుంది. నిర్లక్ష్యపు నిప్పు రాజుకుంది. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో మరణ మృదంగం మోగింది. ఏకంగా 21 నిండు ప్రాణాలను బలి తీసుకుంది. మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో తయారీ కేంద్రం యజమాని కూడా ఉన్నారు. అప్పుడు... అక్కడ పని చేస్తున్న వారిలో అత్యధికులు బాధితులుగా మారారు. తయారీ కేంద్రం కుప్పకూలి... చుట్టుపక్కల ప్రాంతం పొగచూరి... వాహనాలు ఛిద్రమై... మృతదేహాలు చెల్లా చెదురై... ఆ ప్రాంతం యుద్ధ భూమిని తలపించింది. క్షతగాత్రుల హాహాకారాలతో దద్దరిల్లింది.

(కాకినాడ/సామర్లకోట ఫిబ్రవరి 28 అది... కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం శివారు! గోదావరి కాలువ అవతల పచ్చని పొలాల మధ్య... సూర్యశ్రీ ఫైర్ వర్క్స్! శనివారం మధ్యాహ్నం 2.10 గంటలు! శుభకార్యాలు, జాతర్ల కోసం భారీగా బాణసంచా తయారు చేయడంలో కార్మికులు నిమగ్నమయ్యారు. అంతలోనే... ఒక్కసారిగా పెను విస్ఫోటం! ఎనిమిది కిలోమీటర్ల దూరానికీ వినిపించిన శబ్దాలు! భూకంపం వచ్చిందా అన్నంతగా కంపించిన పరిసరాలు! వరుసగా పేలుళ్ల మీద పేలుళ్లు జరుగుతూనే ఉన్నాయి. 20 మీటర్ల ఎత్తుదాకా మంటలు ఎగిసి పడ్డాయి. పేలుళ్ల ధాటికి అక్కడికక్కడే 21 మంది చనిపోయారు. బాణసంచా తయారీ కేంద్రానికి సంబంధించిన రెండు షెడ్లు కుప్ప కూలిపోయాయి. కార్మికులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలు ముక్కలు ముక్కలుగా విడిపోయాయి. సినిమాల్లో చూపినట్లుగా సైకిళ్లు గాలిలోకి ఎగిరి కిందపడ్డాయి. ఇనుప డ్రమ్ములు, స్తంభాలు తుత్తునియలయ్యాయి. పేలుడు తీవ్రత తెలుపుతూ... ఆ ప్రాంతమంతా మరుభూమిని తలపించింది.

## అసలేం జరిగింది...

వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్ బాణసంచా తయారీ కేంద్రం బాణాసంచా తయారీకి ప్రసిద్ధి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో శుభకార్యాలు, జాతరలు, పండగలకు ఇక్కడి నుంచే బాణసంచా వెళ్తుంది. అడబాల శ్రీను అనే వ్యక్తి తన ఇద్దరు కుమారులు అడబాల వీరబాబు, అర్జున్ పేర్లతో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తాజాగా... జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం సింగారమ్మ చింత అమ్మవారి ఉత్సవాలకోసం భారీ ఆర్డరు వచ్చింది. దీంతో తాత్కాలికంగా మరికొందరు కార్మికులను నియమించుకున్నారు. సామర్లకోట, వేట్లపాలెం, మేడపాడు తదితర ప్రాంతానికి చెందిన సుమారు 70 మంది శనివారం బాణసంచా తయారీ పనికి వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి వారిలో దాదాపు సగంమంది భోజనానికి వెళ్లారు. మిగిలిన వారంతా పనిలో నిమగ్నమయ్యారు. వివిధ వర్గాల కథనం ప్రకారం... కలర్ చిచ్చుబుడ్ల తయారీ దగ్గరే తొలి చిచ్చు పుట్టుంది. ఈ చిచ్చుబుడ్లలో మందు కూరేందుకు మెల్లగా సుత్తితో కొడతారు. ఆ సమయంలోనే నిప్పు రవ్వ రాజుకుంది. అది పక్కనే ఉన్న 'సెర్చ్ లైట్' అనే మరోరకం బాణసంచాపై పడింది. మెల్లగా పేలుడు మొదలైంది. అక్కడికి దగ్గరే వందల సంఖ్యలో 'నార బాంబులు' (బ్యాటరీ బాంబులు) ఉన్నాయి. వాటికీ మంట అంటుకుంది. దీనికి తోడు... తమిళనాడు నుంచి తెప్పించిన పేలుడు రసాయనం రెండు డ్రమ్ముల్లో నిండుగా ఉంది. ఇంకేముందీ... యుద్ధంలో బాంబులు కురిపిస్తున్నట్లుగా పేలుళ్లు మొదలయ్యాయి. ఆగకుండా... పేలుతూనే ఉన్నాయి. వందల సంఖ్యలో ఉన్న నారబాంబుల వల్లే పేలుళ్ల తీవ్రత ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఆ ప్రాంతం గోదావరి కాలువకు ఆవల, పొలాల మధ్య ఉండటంతో... తక్షణ సహాయం అందే దిక్కూ లేకుండా పోయింది. పెద్ద ఎత్తున ఎగసి పడుతున్న మంటలు, బాణసంచా పేలుడు, దట్టమైన పొగ కారణంగా... లోపలికి వెళ్లలేకపోయామని, అప్పటికే అక్కడున్న చాలామంది ప్రాణాలు కోల్పోయారని స్థానికులు తెలిపారు.

## హుటాహుటిన..

భారీ విస్ఫోటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎస్పీ బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, కాకినాడ, పెద్దాపురం ఆర్డీఓలు, డీఎస్పీలు, సీఐలు.... ఇలా అందరూ సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం నుంచి పెద్ద ఎత్తున ఫైరింజన్లు వచ్చి మంటలను అదుపు చేశాయి. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాల గుర్తింపు, ఆసుపత్రులకు తరలింపు వంటి వ్యవహారాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

## మళ్లీ... మళ్లీ... పేలుడు

మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 6.30 గంటల దాకా ఫైరింజన్లతో మంటలు ఆర్పుతూనే ఉన్నారు. ఈ క్రమంలో బాణసంచా తయారీ కేంద్రంలో ధ్వంసమైన ఒక రేకులషెడ్డు, కాంక్రీట్ భవనం అడుగున సగం కాలకుండా ఉన్న మందుగుండు మళ్లీ పేలింది. ఆ సమయంలో... కలెక్టర్, ఎస్పీ అక్కడే ఉన్నారు. పేలుడు ధాటికి పరుగులు తీశారు.

## మాంసపు ముద్దలుగా...

పేలుళ్ల తీవ్రతకు మృతదేహాలు బొగ్గులుగా మారిపోయాయి. చిందరవందరగా పడిపోయాయి. ఏ మృతదేహం ఎవరిదోకూడా గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. తల, కాళ్లు చేతులు తెగిపడి ఎగిరి... పక్కనే ఉన్న పొలాల్లో మాంసపు ముద్దలు పడ్డాయి. మరికొందరైతే... ఉన్నచోట ఉన్నట్లుగానే బుగ్గి అయ్యారు. మృతుల్లో కొంతమందిని అతికష్టంపై వెతికి పోలీసులు, స్థానికులు గుర్తించారు. ఘటనా స్థలానికి ఐదారువందల మీటర్ల దూరంలోనూ గోదావరి కాలువ గట్టుపై తలలేని మొండెం కనిపించింది. ముద్దలు ముద్దలుగా, తునాతునకలైన మృతదేహాలను ఒకచోట చేర్చి స్ట్రెచర్ మీద ఎక్కించేందుకు ఫైర్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సైతం వణికిపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొన్ని మృతదేహాలను అతికష్టం మీద గుర్తించగా... గుర్తుపట్టలేని మృతదేహాలకు నంబర్లు వేసి సామర్లకోట మార్చురీకి తరలించారు.

## వేట్లపాలెం దుర్ఘటన మృతులకు పోస్టుమార్టం పూర్తి

కాకినాడ, ఫిబ్రవరి 28 కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రం సూర్య శ్రీ ఫైర్ వర్క్స్‌లో జరిగిన ఘోర ప్రమాద దుర్ఘటనలో మరణించిన కూలీల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేశారు. శనివారం రాత్రి మృతుల కుటుంబీకులు, బంధువులకు అధికారులు మృతదేహాలను అప్పగించారు. అంత్యక్రియల ఖర్చు కింద 25 వేల రూపాయల చొప్పున అందజేశారు.

# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

➤ మొదటి పేజీ తరువాయి

శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది..

జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే..జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు..ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు..నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

➤ మొదటి పేజీ తరువాయి

నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన పక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# పామాయిల్ రైతులకు శుభవార్త

మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /– ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/– పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది.

# అభివృద్ధి పనులు అనేవి నిరంతర ప్రక్రియ..

➤ మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లు వన దేవతలను దర్శించుకున్నారు.మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం , ప్రధాన ఆర్చిలను, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను, చుట్టూ డ్రైనేజీ, మీడియా టవర్ లను, గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం వాహనం లో జంపన్న వాగు, హరిత,ఊరట్టం, చిలకల గుట్ట, ఆర్ టి సి జంక్షన్ లను కూలంకషంగా పరిశీలించారు.అనంతరం మంత్రులు మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో , మేడారం జాతర అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖల వారిగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్నారని, సెలవు రోజులలో లక్షలాదిమంది భక్తులు అమ్మవార్ల దర్శన భాగ్యం కోసం చేరుకుంటున్నారని అన్నారు. మేడారం చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని సూచించారు.

# భద్రాద్రి అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సేవలు అభినందనీయం.




## సమగ్ర దృష్టితో ముందుకు నడిపిన దృఢ నాయకత్వం -- ప్రజామమేక పరిపాలనకు కొత్త నిర్వచనం.













**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ – :**

తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి గాథలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిన పరిపాలన అంటే జితేష్ వి. పాటిల్ నాయకత్వమే అని చెప్పాలి. 2024 జూలై 16న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రాముని దర్శనానికి వెళ్తున్న సమయంలో బూర్గంపాడు సమీపంలో ప్రమాదం జరిగి గాయపడిన క్షతగాత్రులను ఆయన స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. 26 ఫిబ్రవరి 2026 వరకు తన పదవీకాలంలో జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా స్పష్టమైన విజన్‌తో ముందుకు నడిపించారు. వ్యవసాయం, గిరిజన సంక్షేమం, యువత సాధికారత, విద్యా--ఆరోగ్య రంగాలు, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకం, రహదారి మౌలిక వసతులు వంటి ప్రతి విభాగంలో సమన్వ యంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి అభివృద్ధిని ప్రజల దైనందిన జీవితాలకు చేరువ చేశారు. తన పరిపాలనలో పారదర్శకత, ఫలితాల ఆధారిత అమలు, ప్రజలతో మమేకం, శాఖల సమన్వయం, 24 గంటల అందుబాటు, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ వంటి అంశాలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. యాస్పిరేషన్ జిల్లా పురోగతిలో మూడు జాతీయ అవార్డులు గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సంపూర్ణ అభి యాన్ అవార్డు, నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీ షనర్ అవార్డు, జల సంచయ్ జల్ భాగీదారీ అవార్డులు సాధించడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

### వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు

రైతు కుటుంబంలో జన్మించిన పరిపాలకుడిగా రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. మునగ సాగు, అంతర పంటలు, పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి అనుబంధ వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయ వనరులను విస్తరించారు. ఫామ్ పౌండ్లలో చేపల పెంపకాన్ని ప్రవేశపెట్టి సమీకృత వ్యవసాయ విధానాన్ని అమలు చేశారు.

సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ బయోచార్ తయారీని స్వయంగా ప్రదర్శించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమని రైతుల్లో అవగాహన కల్పించారు. వ్యవసాయాన్ని నష్టరహిత రంగంగా కాకుండా లాభదాయక రంగంగా మలచాలనే దృఢ సంకల్పంతో రైతుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

### యువత, మహిళల సాధికారత

నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా శిక్షణలు, ఫర్నిచర్ తయారీ యూనిట్లు, “గురు--శిష్య హస్తశిల్పి” కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారు. పలు ప్రైవేట్ మరియు కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళా సంఘాలకు సమీకృత వ్యవసాయం, కౌజు పిట్టల పెంపకం, కూరగాయల సాగు, మేకల పెంపకం వంటి రంగాల్లో శిక్షణలు అందించి ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఎగ్జిబిషన్లు, మేళాలు నిర్వహించారు. మహిళా సాధికారతను కుటుంబ స్థాయి నుంచి గ్రామ స్థాయికి విస్తరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశారు.

### సమీకృత వ్యవసాయ ఫార్మ్ హౌస్‌లు
### రైతు కుటుంబానికి స్థిరమైన ఆర్థిక భరోసా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతు ఆదాయం పెంపు దిశగా సమీకృత వ్యవసాయ ఫార్మ్ హౌస్‌లను ఆదర్శ నమూనాగా అభివృద్ధి చేశారు. ఒకే ప్రాంగణంలో పంటలు, పశుపోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి విభిన్న కార్యకలాపాలను సమన్వయంతో నిర్వహించే విధానాన్ని ప్రోత్సహించి “ఒకే భూమి -- అనేక ఆదాయ వనరులు” అనే భావనను ప్రజల్లో నాటారు. ఫామ్ పౌండ్లు, సేంద్రియ ఎరువుల తయారీ, కూరగాయలు వంటి సమీకరణతో ఖర్చులు తగ్గించి, సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చేలా చక్రాకార వ్యవస్థను అమలు చేశారు. చిన్న, సన్నకారు రైతులకూ లాభదాయకమైన, పర్యావరణహితమైన వ్యవసాయ నమూనాగా ఈ ఫార్మ్ హౌస్‌లు జిల్లాలో స్ఫూర్తిదాయక మార్గదర్శకంగా నిలిచాయి.

### విద్యా–ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో రాత్రి బస చేసి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్, విద్యార్థుల్లో క్రీడా ప్రోత్సాహం అందించేదా అవసరమైన క్రీడా సామాగ్రి అందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులను పూర్తి చేయించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక పరికరాల సమకూర్పు, అత్యవసర వాహనాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం వంటి చర్యలతో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశారు. ఆరోగ్య రంగంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదర్శప్రాయ నిర్ణయం తీసుకొని ఆయన సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే మగబిడ్డకు జన్మనిచ్చారు. ప్రజలకు సమయానుకూల వైద్య సేవలు అందేలా సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు.

### గిరిజనాభివృద్ధి – సిఎస్ఆర్ సమ్మిట్

గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా స్థాయిలో భారీ సిఎస్ఆర్ సమ్మిట్ నిర్వహించారు. పలు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించారు. ఇది గిరిజనాభివృద్ధికి కొత్త దిశానిర్దేశంగా నిలిచింది. గిరిజన ఉత్పత్తులు నాయక పోడు మాస్క్ దేశవ్యాప్త గుర్తింపు ప్రత్యేక కృషి చేశారు.

### ఖనిజ సంపదకు శాస్త్రీయ దిశ -- భూవిజ్ఞాన కేంద్రంగా భద్రాద్రి

జిల్లాలో సమృద్ధిగా ఉన్న ఖనిజ సంపద, భౌగోళిక వైవిధ్యంపై సమగ్ర అధ్యయనం జరిపించి, భూవిజ్ఞాన పరిశోధనలకు భద్రాద్రి అనుకూల కేంద్రంగా అభివృద్ధి చెందగలదని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. భూగర్భ వనరులు, ఖనిజ నిల్వలు, జలవనరులు, వాతావరణ మార్పులపై లోతైన పరిశోధనలకు అవసరమైన సహజ వాతావరణం జిల్లాలో ఉన్నదని స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ దూరదృష్టి ఫలితంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సస్ యూనివర్సిటీ స్థాపనకు మార్గం సుగమమై, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను భూ విజ్ఞాన విద్యా--పరిశోధనల జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఇది జిల్లా అభివృద్ధికి దీర్ఘకాల శాస్త్రీయ పునాది ఏర్పరిచిన మైలురాయిగా నిలిచింది.

### పర్యావరణ పరిరక్షణలో “భద్రాద్రి మోడల్”

ఇంకుడు గుంతల ఉద్యమం, ఔషధ మొక్కల నాటకం, సీడ్ బ్యాంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో “భద్రాద్రి మోడల్”ను రూపుదిద్దించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పర్యావరణ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

### పర్యాటకాభివృద్ధి -- భద్రాద్రి ఖ్యాతి

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ప్రతి ఆదివారం నదీహారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు . శ్రీరామనవమి ముక్కోటి మహోత్సవాల సందర్భంగా పటిష్ట ప్రణాళికలు అమలు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఏరు ది రివర్ ఫెస్టివల్, కిన్నెరసాని రివర్ వాక్ , శ్రీనివాస గుట్ట ట్రెక్కింగ్, బెండలపాడు ఫారెస్ట్ వాక్ వంటి పర్యాటక ప్రదేశాలను మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేసి జిల్లాను పర్యాటకపరంగా ముందుకు నడిపించారు.

### క్రీడా ప్రోత్సాహంతో యువతలో స్ఫూర్తి

జిల్లాలోని క్రీడాకారుల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిస్తూ ఆధునిక క్రీడా సౌకర్యాల ఏర్పాటు, మైదానాల అభివృద్ధి, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్పులో ప్రత్యేక కృషి చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించారు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టి యువతలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, పోటీ భావనలను పెంపొందించే దిశగా సమగ్ర చర్యలు అమలు చేశారు.

### రహదారి మౌలిక వసతుల బలోపేతం

రహదారులపై గుంతల సమస్యను శాశ్వత పరిష్కార దిశగా తీసుకెళ్లేందుకు కోల్డ్ మిక్స్ సాంకేతికతను ప్రవేశపెట్టారు. వర్షాకాలంలో కూడా తక్షణ మరమ్మతులు చేపట్టే విధంగా దశలవారీ ప్రణాళిక అమలు చేసి ప్రధాన, గ్రామీణ రహదారులను వేగంగా పునరుద్ధరించారు.

### బ్రిక్స్ ఛాలెంజ్” -- తక్కువ ఖర్చుతో నిర్మాణ విప్లవం

తక్కువ ఖర్చుతో ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ “బ్రిక్స్ ఛాలెంజ్” కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. స్థానిక మట్టితో ఇటుకల తయారీని స్వయంగా ప్రదర్శించి యువతను భాగస్వాములుగా మార్చారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జైశ్రీరామ్ నామంతో ఇటుకల తయారీకి శ్రీకారం చుట్టారు. పర్యావరణ హిత పద్ధతిలో మట్టి ఇటుకలతో నిర్మాణం సాధ్యమని నిరూపించి ఖర్చు తగ్గింపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించారు.

### ప్రతిష్టాత్మక కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవం, సీతారామ బహుళార్థక ప్రాజెక్ట్ జాతికి అంకితం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి, ముక్కోటి మహోత్సవాలు, మున్సిపల్, పంచాయితీ ఎన్నికలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించి జిల్లా పరిపాలన సామర్థ్యాన్ని చాటిచెప్పారు.

### డ్రోన్ సాంకేతికతతో వేగవంతమైన వరద సహాయం

వర్షాకాలంలో గోదావరి రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైన సందర్భాల్లో డ్రోన్ సాంకేతికతను వినియోగించి చిక్కుకుపోయిన బాధితులకు ఆహార పొట్లాలు, తాగునీటి సాచెట్లు మరియు అత్యవసర సరఫరాలను నేరుగా గాల్లో నుంచి దించి అందించి,వరదల సమయంలో సమయానుకూల సహాయక చర్యలు చేపట్టడం విశేషంగా నిలిచింది.

ఉపాధి హామీ పథకం పనులు ల్లో పాల్గొని తాను కూడా కూలీగా పనులు చేసి ఆదర్శంగా నిలిచారు. జిల్లా అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన జితేష్ వి . పాటిల్ ప్రస్తుతం తెలంగాణ సౌతేర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ రంగంలో సాంకేతిక ఆధునీకరణ, వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శక నిర్వహణ వంటి అంశాల్లో కూడా ఆయన కొత్త ప్రమాణాలు నెలకొల్పుతారనే విశ్వాసం వ్యక్తమవుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి చరిత్రలో జితేష్ వి. పాటిల్ పరిపాలన ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజల హృదయాల్లో నిలిచే పరిపాలకుడిగా ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి.







# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







## భీమారం కేజీబీవీ మరియు దాంపూర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

మంచిర్యాల జిల్లా /భీమారం /ఫిబ్రవరి 28 /అక్షరం న్యూస్ –

విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యా బోధన పట్ల అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత మరియు పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, భోజన తయారీ సమయంలో సిబ్బంది తప్పనిసరిగా శుభ్రత నిబంధనలు పాటించడంతో పాటు తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, వారికి సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారు చేసిన మట్టి ఆకృతులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు.

?అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంపికైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని, నిర్మాణ దశలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బిల్లులు



మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుక సౌకర్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ ట్రైనింగ్ సందర్భంగా మంర్రే గా కూలీలతో కలిసి పని చేసిన వరంగల్ జిల్లా అధ్యక్షులు అయుబ్.





**వికారాబాద్ జిల్లా / వికారాబాద్ టౌన్ / ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ – :**

శనివారం రోజు తెలంగాణ లోని వికారాబాద్ జిల్లా లోని మధనపల్లి గ్రామం నందు తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ ట్రైనింగ్ సందర్భంగా శనివారం మంర్రే గా గ్రామంలో కూలీలతో కలిసి పనిచేయడం జరిగింది అని మహమ్మద్ అయుబ్ అన్నారు. వారితో కలిసి పని చేసినప్పుడు వారి పడేటటువంటి కష్టాలను వారు పడుతున్న అవస్థలు. అదేవిధంగా వారి సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించిడం జరిగింది అని మహమ్మద్ అయుబ్ అన్నారు. ముఖ్యంగా పని చేసే కూలీలకు కనీసం త్రాగు నీళ్లు లేక విలవిల లాడి పోతున్నారు అని చిన్నపిల్లలు తల్లులు పిల్లల్ని తెచ్చుకొని ఎండలో కూర్చోబెట్టి పనులు చేసుకుంటున్నారు అని కనీసం వారికి టెంట్ లేక చిన్న బిడ్డలకు పాలు ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. వారికి. దెబ్బలు తాకితే ప్రథమ శికిత్స కిట్లు కూడా లేవు అని పనికి సరిపడా పనిముట్లు కూడా ఇవ్వడం లేదని కూలీలు వాపోతున్నారు వారు అన్నారు. రోజుకు రెండుసార్లు సంతకాలు పెట్టాలని చట్టలు మార్పులు తీసుకొచ్చారు అయితే దాని ద్వారా పేదలమైన మేము ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోయారు. ఇప్పుడు గ్రామ పంచాయితీ లో ఉపాధి హామీ పనులు పై తీర్మానం చేసుకునే వాళ్ళం. కానీ రానున్న రోజుల్లో కాంట్రాక్టర్ నిర్ణయం మేరకు పని చేయాలి. ఇప్పుడు అవకాశాలు తీసివేశారని రోదన చెందుతున్నారు, ముందు మాకు ప్రతివారం కూలిపడేదని, ఇప్పుడు కూలీలు నాలుగు వారాలు ఐదు వారాలు పడకుండా పోతున్నాయని మేము ఏం తినాలో తెలియక అల్లాడుతున్నామని బాధపడుతున్నారు అని అన్నారు. మేము పనికి వచ్చి ఇంటికి పోయే లోపల ఒంటి గంట అవుతుందని ఆకలితో సతమతమవుతున్నామని కనికరం లేకుండా మా దగ్గర పని చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చెందారు, వీటన్నిటిని గమనించిన డీ.సీ.సీ. అధ్యక్షులు మైన మేము రానున్న రోజుల్లో పనికి ఆహారం కూలీలకు అండగా ఉండాలి వారి హక్కుల కై కూలీల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మీకు ఏ సమస్య అయినా మేము పోరాటం చేస్తామని మీకు వెన్నుదండగా ఉంటామని నిర్ణయం తీసుకున్నాం అని మహమ్మద్ అయుబ్ అన్నారు. ఈ కార్యక్రమలో ఏ ఐ సి సి కార్యదర్శి మీనాక్షి నటరాజన్, సచిన్ రావు. సచిన్ సవంత్. పలాక్ వర్మ సంతోష్ రెండు రాష్ట్రలా జిల్లా ఆధ్యక్షులు పాల్గొన్నారు.



## ఏడుపాయల వన దుర్గామాతను దర్శిం చుకున్న ఎల్లారెడ్డి మునిసిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్ :ఎల్లారెడ్డి మున్సిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ కా లభైరవ టెంపుల్ చైర్మన్ చింతల శంకర్ శనివారం ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖ శాంతులతో మెలగాలని దుర్గామాత అమ్మ వారికి మొక్కుకున్నట్లు తెలిపారు వారి వెం ట కాంగ్రెస్ నాయకులు జక్కుల సంతోష్ కుమార్ మల్లేష్ సుజిత్ నవీన్ హర్ష రాహు ల్ బైరు పురుషోత్తం రాజు ప్రకాష్ కన్నయ్య తదితరులు ఉన్నారు

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్**

**మంచిర్యాల జిల్లా / నస్పూర్ /ఫిబ్రవరి 28 /అక్షరం న్యూస్–**

మంచిర్యాల రాజస్వ మండల అధికారి (=ఋా)గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం ఆయన తన నూతన బాధ్యతలను స్వీకరించిన అనంతరం, నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

?కాగా, ఇప్పటివరకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన పి.చంద్రయ్య పదోన్నతి పొందారు. ఆయన ప్రస్తుతం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా తన విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శ్రీనివాసరావుకు రెవెన్యూ విభాగపు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

## రాయితీపై వ్యవసాయ డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ

### జిల్లాకు 10 డ్రోన్ల కేటాయింపు.. 40 శాతం రాయితీ పొందేందుకు గ్రూపులకు అవకాశం

**మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 28 /అక్షరం న్యూస్–**

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయితీపై డ్రోన్ల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.కె.వి.వై. – ఎస్.ఎం.ఎ.ఎం. (=ఖవ్–నాహీనావీ) 2025–26 సంవత్సరానికి గాను జిల్లాకు మొత్తం 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని, ఇందులో మంచిర్యాల డివిజన్‌కు 3, చెన్నూర్ డివిజన్‌కు 3, బెల్లంపల్లి డివిజన్‌కు 2 మరియు భీమిని డివిజన్‌కు 2 డ్రోన్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించినట్లు వెల్లడించారు. ఈ డ్రోన్లను 40 శాతం రాయితీ లేదా గరిష్టంగా 4 లక్షల రూపాయల రాయితీపై అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు (ఫ్రీూా), స్వయం సహాయక సంఘాలు (నాఎ+), మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ాూజూ) గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

?గ్రూప్ కేటగిరీ కింద డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఉద్యానవన మరియు ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు రైతులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఏ.డి.ఏ.లు, వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసక్తి గల సంఘాలు మరియు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆదేశం నిరుపేద యువతి కుటుంబానికి ఆర్థిక సాయం

**–వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం ఆరో వార్డు గాంధీ నగర్ లోని జంగ సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలు మేరకు అనునిత్యం ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి ఎమ్మెల్యే మాటను అమలు చేసే చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష–శ్యాంసుందర్ స్థానిక యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఉచిత కం టి వైద్యశిబిరం

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 28/ అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా పోలీస్ వా రి ఆద్వర్యంలో నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో శనివారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్ర మంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎల్లారె డ్డి డిఎస్పి శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా కంటి సమస్యల గురించి కంటి వైద్యులు రామ్మోహన్ మాట్లడుతూ కంటి సమస్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్త లనువివరించారు ఉచిత కంటి వైద్య శిబిరంలో100 మందికి పరీక్షలు నిర్వహించా రు అందులో 10మందికి కేటరాక్ ఆపరేష న్ కొరకుహైదరాబాద్ లోనిసరోజినీదేవి కం టిఆసుపత్రికితరలించారు45మందికికంటి అద్దాలకురిఫర్ చేశారుఈకార్యక్రమంలో ఎ ల్లారెడ్డిడిఎస్పి శ్రీనివాసులు భార్గవ్ గౌడ్ పోలీసుసిబ్బందితదితరులుపాల్గొన్నారు



# మెనూ ప్రకారం భోజనం అందించాలి





**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచి కరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శనివారం పోచంపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.బాలికల వసతి గృహంలోని విద్యార్థినుల నివాస సదుపాయాలు, భోజన వసతి, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు మరియు విద్యా ,వాతావరణాన్ని కలెక్టర్ పరిశీలించారు.వసతి గృహంలో అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. గదుల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.విద్యార్థినులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

**చేనేత సహకారం సంఘాన్ని సందర్శించిన కలెక్టర్**

పోచంపల్లి గ్రామంలోని చేనేత సహకారం సంఘం, మరియు చేనేత యూనిట్ లను శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత సంఘం సభ్యులకు ఎంతమందికి పని కల్పిస్తుందని,ఎక్కడ విక్రయిస్తారని తెలుసుకొని తగిన సలహాలు సూచనలు చేశారు. తదుపరి సాయిని భరత్ యొక్క చేనేత యూనిట్ ను సందర్శించి, చేనేత చీరల తయారీ యొక్క వివిధ దశలను తెలుసుకొని చేనేత కార్మికుల యొక్క కళా నైపుణ్యాన్ని కొనియాడారు. చేనేత కార్మికుల యొక్క ఇండ్లను సందర్శించి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని చేనేత చీరలు తయారీ ద్వారా నెలకు ఎంత ఆదాయం వస్తుంది, పట్టుదారం ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తారని, తయారైన చీరలు ఎక్కడ విక్రయిస్తారని, ఏ అవసరం ఉన్నా కూడా తనతో విన్నవించుకోవచ్చని భరోసా ఇచ్చారు.ప్రసిద్ధ ఇక్కత్ చీరల తయారీ విధానం, డిజైన్ ప్రక్రియ మరియు వాటి ప్రత్యేకతలను ప్రత్యక్షంగా పరిశీలించి కళాకారులతో ముచ్చటించారు.పోచంపల్లి ఇక్కత్ చీరలకు దేశ విదేశాలలో ఉన్న డిమాండ్, రంగుల సమన్వయం, టై-అండ్-డై పద్ధతిలో ముందుగానే డిజైన్ వేయడం వంటి ప్రత్యేకతల గురించి తెలుసుకున్నారు. ప్రతి చీరలో కనిపించే , సంప్రదాయ కళాత్మకత, చేతి నైపుణ్యం పోచంపల్లిని చేనేత రంగంలో ప్రత్యేక స్థాయికి చేర్చాయని అభినందించారు.ఒక చీర నేయడానికి అనుసరించే దశల వారీ ప్రక్రియను కళాకారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ , ఏడిఓ బాలమోహన్ రెడ్డి,సహకార సంఘం చైర్మన్ భారత వాసుదేవ్, సోసైటీ సభ్యులు,స్థానిక కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్.

**వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు 3వ విడత నిధులు మంజూరు కు విజ్ఞప్తి.**
**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.**

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా మూడవ విడత నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వేములవాడకు విచ్చేసి రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధికి అంకురార్పణ చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా మొదటి విడుదల 50 కోట్లు, రెండవ విడతలో 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది.

కాగా మూడవ విడతలో నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రిని కోరడం జరిగింది దీనికి ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు అని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.



అనంతరం రాజన్న ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి విస్తరణ పనుల గురించి రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలో గల వివిధ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల గోడ పత్రిక విడుదల

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ 2026-27 సంవత్సరానికి గాను నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపికల గోడ పత్రికను శనివారం విడుదల చేశారు. ఈ ఎంపికలను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించబడును.

అర్హులు అయిన విద్యార్థిని, విద్యార్థులు https://tgss.telangana.gov.in/ వెబ్ సైట్ లో తేది : 26.02.2026 నుండి 04.03.2026 లోపు తమ పేరును నమోదు చేసుకోగలరు.ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 8 సంవత్సరాలలోపు అనగా 01.09.2017 నుండి 31.08.2018 లోపు మధ్యలో జన్మించి వుండాలి మరియు నాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు.ఈ ఎంపికలకు హాజరగు విద్యార్థినీ, విధ్యార్థులు ఈ క్రింద తెలిపిన ధ్రువ పత్రములు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీ తమ వెంబడి తిసుకోనిరాగలరు1. ప్రస్తుత పాఠశాల నుండి వయస్సు , స్టడీ సర్టిఫికేట్.

2. తహశీల్దార్/పంచాయతీ/మున్సిపాలిటీ/కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం.3. 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు.

4. ఆధార్ కార్డ్ .5. కుల ధృవీకరణ పత్రం .

6. (05) ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు.

జిల్లాలోని అసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు https://tgss.telangana.gov.in/ వెబ్ సైట్



లో తమ వివరాలు తేది: 26-02-2026 నుండి 04-03-2026 వరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది.మండల స్థాయిలో 13-03-2026 నుండి 17-03-2026 వరకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించబడతాయి.మరియు జిల్లాస్థాయిలో తేదీ 30-03-2026 నాడు జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర), నాగర్ కర్నూల్ నందు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి వి సీతారాం , జిల్లా సివిల్ సప్లై అధికారి నరసింహ రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలే లక్ష్యం

**గద్వాల ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వందశాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు.మిల్లెట్స్‌తో పాటు ఇతర పౌష్టికాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు.పరీక్షల భయాన్ని దూరం చేసుకుని మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా సిద్ధమవ్వాలని అన్నారు.వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి పునశ్చరణ చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను పరిశీలించి సాధన చేస్తే పరీక్షలపై మంచి అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఉత్సవాలకు ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

మార్చి 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రేపు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక వద్ద పారిశుధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల వసతి కోసం ఆన్‌లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఆంగ్ల పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఆంగ్ల పరీక్ష అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిసిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో సెట్-సి ప్రశ్నపత్రంతో పరీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.?పరీక్ష హాజరు వివరాలను వెల్లడిస్తూ.. జిల్లావ్యాప్తంగా జనరల్, వొకేషనల్ విభాగాల్లో కలిపి మొత్తం 8,546 మంది విద్యార్థులకు గాను 8,362 మంది హాజరయ్యారని, 184 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు. జనరల్ విభాగంలో 6,801 మందికి 6,682 మంది (119 మంది గైర్హాజరు), వొకేషనల్ విభాగంలో 1,745 మందికి 1,680 మంది (65 మంది గైర్హాజరు) పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, మాల్‌ప్రాక్టీస్ కేసులు ఏవీ నమోదు కాలేదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తదుపరి పరీక్షలకు కూడా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**పదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సై సూర్యనారాయణను**
**ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## జాతీయ సైన్స్ డే కార్యక్రమ నిర్వహణ



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 28, అక్షరం న్యూస్.

మై భారత్ మేరా యువ భారత్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల లో శనివారం రోజు నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ సంతోష్ తో పాటు రజిత ప్రోగ్రాం ఆర్గనైజర్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ సైన్స్ దినోత్సవం 2026 ' విజ్ఞాన శాస్త్రంలో మహిళలు విక్సిత్ భారత్ ఇతివృత్తం జరుపుకుంటు శాస్త్రీయ పరిశోధనల్లో మహిళల నేతృత్వంలోని ఆవిష్కరణల పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందనీ , ఇది భారత దేశ స్వావలంబన భవిష్యత్తు వైపు నడిపిస్తుందనీ కార్యక్రమ ప్రాముఖ్యత ను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస,రచన ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు యువజన సంఘాల నాయకులు సిద్ధార్థ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- **రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**



కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్:

పాఠశాల పిల్లలు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు.మండలంలోని ఊషన్నపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ మేళా నిర్వహించారు. పిల్లలు తయారుచేసిన సైన్స్ పరికరాలు, ప్రయోగ అంశాలను ప్రదర్శించారు. ఈ సైన్స్ మేళాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాలబాలికలకు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ శాస్త్ర పరిజ్ఞానం మనిషిని ఉన్నతునిగా చేస్తుందని, సమాజంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. పిల్లలు క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సామాజిక స్పృహతో పాటు శాస్త్రీయ వైఖరి కలిగి ఉండాలన్నారు. సర్ సివి రామన్ తోపాటు పలువురు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, వారి గొప్పతనం గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, గోపిశెట్టి సుప్రియలు శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలు సైన్స్ కు సంబంధించిన చక్కని పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. తర్వాత పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లి లో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు..

- **మేరపల్లిలో పేద మహిళకు నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేసిన నాయకులు..**

- **స్వీట్లు పంపిణీతో సంబురాలు**




పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

మిలియన్స్ ఈవెన్స్ ఓవే కుట్టుమిషన్ ను 1845 లో కుట్టు మిషన్ ను కనిపెట్టిన సందర్భాన్ని పురష్కరించుకుని ఆరోజుననే ఆ మహనీయుని పుట్టినరోజుగా భావించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేరుకులస్తులంతా ప్రపంచ టైలర్స్ డే గా నిర్ణయించడంతో అప్పటి నుంచి ఫిబ్రవరి 28ని ప్రపంచ టైలర్స్ డే గా నిర్ణయించారు. దీంతో అప్పటి నుంచి ఫిబ్రవరి 28ని ప్రపంచ టైలర్స్ డే ను జరుపుకోవడం జరుగుతుందని ఇందులో బాగంగానే పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామపంచాయతీ అనుబంధగ్రామం మేరపల్లిలో శనివారం ప్రపంచ టైలర్స్ డే ను జరుపుకుని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. రాష్ట్ర మేరు సంఘం నాయకుడు కీర్తి రాజయ్య ఆద్వర్యంలో మేరపల్లికి చెందిన పేద కుటుంబీకురాలైన మంథని అనిత కుట్టు మిషన్ తో కుట్టుపనిపై ఆధారపడి జీవిస్తుండడంతో ఆమే పరిస్థితిని గమనించి టైలర్స్ డె సందర్భంగా ముత్తారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కీర్తి రాయగట్టు ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుగూరి శ్రీనివాస్ , నర్సయ్య ,లక్ష్మయ్య , శ్రావణ్ , వెంకటెష్ , మంథని అనిత, లత, సరిత, పుష్పలత, నర్సమ్మ , ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘించిన రెండు ఇటుక బట్టీలు సీజ్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్;

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో నిబంధనలు అతిక్రమిస్తూ నిర్వహిస్తున్న రెండు ఇటుక బట్టీలను అధికార యంత్రాంగం సీజ్ చేసింది.గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఎంఎస్‌బి బ్రిక్స్, వీబీసీ బ్రిక్స్ ఇటుక బట్టీలలో సరైన మౌలిక వసతులు లేకపోవడం, ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించకపోవడం, అవసరమైన ధ్రువపత్రాలు లేకుండా కార్యకలాపాలు కొనసాగించడం గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత ఇటుక బట్టీలను సీజ్ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ విషయమై నివేదికను జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ డివిజనల్ అధికారికి సమాచార నిమిత్తం సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు.

## అరైవ్ అలైవ్' ద్వితీయ దశలో భాగంగా రహదారి భద్రత అవగాహన కార్యక్రమం




పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్;

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'అరైవ్ అలైవ్' ద్వితీయ దశ కార్యక్రమం భాగంగా పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి సహాయ పోలీసు కమిషనర్ జి. కృష్ణ విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తల రక్షణ కవచం ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. యువత రోడ్డు భద్రతపై బాధ్యతగా వ్యవహరించి ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి, పెద్దపల్లి పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ రావు, నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై రహదారి భద్రతపై అవగాహన పొందారు.

## రోడ్డు దాటలేక తీవ్ర ఇబ్బందులు

- **అంజయ్య నగర్ మెయిన్ రోడ్డుపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి:**

**ఆంజనేయులు సాగర్**



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 28:

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ మెయిన్ రోడ్డుపై, కొండాపూర్--గచ్చిబౌలి ప్రధాన రహదారిపై పాదచారులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను అత్యవసర ప్రాధాన్యతపై నిర్మించాలంటూ అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రహదారి దాటడం కష్టసాధ్యంగా మారిందని, ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, బంజారా నగర్ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతిరోజూ రహదారి దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ఇటీవల ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ప్రణాళికలు ఉన్న నేపథ్యంలో, ఆ పనులతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని కూడా కలిపి చేపట్టాలని కోరారు. ఒకవేళ రోడ్డు విస్తరణ పనులు ఆలస్యమైతే, ప్రజల భద్రత దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యవసరంగా ముందుగా చేపట్టాలని ఆయన అధికారులను అభ్యర్థించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ స్థల పరిశీలన నిర్వహించి, వీలైనంత త్వరగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి నరసింహ, సంతోష్, స్వామి, బాలపీర్ సాగర్, రాజేందర్ రెడ్డి, రాజు, గురు స్వామి, వీరేష్, విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత కోసం యువ మండల్ వికాస్ అభియాన్



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 28, అక్షరం న్యూస్.

గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ పెద్దపల్లి, స్వామి వివేకనంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమాన్ని 5 రోజులలో 50 గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాణి డిగ్రీ, పీజీ, కళాశాల ఆవరణలో యువజన నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ రేషవేణి మహేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోనీ యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటి వరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన. సంఘాలను ఏర్పాటు చేసి, వారిని 'మై భారత్ కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. తద్వారా భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో శివాని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషవేణి మహేష్ వివేకనంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేషవేణి సిద్ధార్థ ఉపాధ్యక్షులు నితిన్ అభిషేక్ కార్యదర్శి సోను రిషి ఆదర్శ్ రాకేష్ ఇర్ఫాన్ నితిన్ యువజన సంఘాల నాయకులు ధీరజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 28, అక్షరం న్యూస్.

స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.విశ్వం హెడ్ టెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సెల్ఫీ బి పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదివారం నిజాంబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏం సంచిత్ మూడవ తరగతి, వి తనీష్ రావు ఐదవ తరగతి, ఎం సాహితీ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు మరింత ప్రతిభ చూపాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- **చైర్మన్ కోరికల సత్యనారాయణ గౌడ్,**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవ బ్రహ్మోత్సవములకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ చైర్మన్ కోరికల సత్యనారాయణ గౌడ్, ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంత శర్మ ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు. మార్చి 1న తేదీల్లో శ్రీవారి కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు 2వ తేదీన శ్రీవారి కల్యాణ మహోత్సవములు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మార్చి 2 వ తేదీన రథోత్సవం జరుగునని పేర్కొన్నారు. ధర్మకర్త మండలి సభ్యులు చింతల రాజిరెడ్డి ధర్మకర్త నరేండ్ల శ్రీనివాసరావు ధర్మకర్త జనగామ హేమలత ధర్మకర్త మాటూరి సమ్మయ్య ధర్మకర్త రేగుంట్ల రవి మరియు గ్రామ ప్రజలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. గోదావరిఖని నుండి పూర్తిస్థాయిలో బస్సు సౌకర్యం కలదని తెలిపారు.



## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్:

ప్రపంచ టైలర్స్ డే వేడుకలను శనివారం మండల కేంద్రంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కుట్టుమిషన్ రూపకర్త ఎలియాస్ హోవే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేయించి వారందరికీ తినిపించారు బట్టలమ్మేవారు ఒకరైతే టైలర్ అనేవారు ముఖ్యుడు అని మనిషికి బట్టలు ఎలా ఉండాలో అలా కుట్టగలిగే వాడే టైలర్ అంటారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు గూట్ల శ్రీహరి, క్యాషియర్ వొడ్నాల రమేష్,మాజీ అధ్యక్షులు వొడ్నాల రాజయ్య, గోలి రంగయ్య, పాషికంటి రవీందర్,రావుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాలలో రాణించాలి

- గ్రంథాలయ చైర్మన్ రాంబాబు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 28: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక తదితర రంగాలలో రాణించి అం దరి మన్ననలను పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని గబ్బెట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కె. సునంద అధ్య క్షత వహించగా రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులు ఇంగ్లీషులో ఉపన్యాసం ఇవ్వడంతో పాటు వారు ప్రదర్శించిన ఆట, పాటలు అందరిని అలరించాయి. కార్యక్రమం లో ఎంఈవో రఘునందన్ రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం, సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ స్వామి, వెలిశాల కృష్ణ ఎస్ఎంసీ చైర్మన్ యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లో తురక కాశాలకు అవకాశం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 28, అక్షరం న్యూస్.

తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే ప్రభుత్వ పథకాలలో పెద్దపెల్లి జిల్లా తుర్కకాశ ముస్లింలకు కూడ అవకాశం కల్పించినట్లు తురక కాషా ముస్లిం కమిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ సల్మాన్ తెలిపారు. తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రవేశపెట్టిన పథకంలో ఆన్లైన్ వెబ్సైట్లో పెద్దపెల్లి జిల్లా పేరు లేనందున వెబ్సైట్లో చేర్చుటకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావును కలవగా, ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చి వెబ్సైట్లో కనిపించే విధంగా చర్యలు తీసుకున్నారని అందుకు తాము ఎమ్మెల్యే కు తమ కాశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదంబ పూర్ ఉపసర్పంచ్ షేక్ వలి, వార్డ్ మెంబర్ షేర్ అలీ, ఉపాధ్యక్షుడు సయ్యద్ రాజ్ మహమ్మద్, పఠాన్ కరీం, షేక్ అమిన్, షేకిమామ్ తదితరులు హాజరయ్యారు.

## పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 28:

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తీవ్ర ఆనారోగ్య సమస్యలతో బ ా ద ప డ ు త ు న్న మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన బొల్లపల్లి చంద్రమౌళికి మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుండి రూ.5 లక్షల విలువ గల ఎల్వోసీని శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి హైదరాబాద్ అతని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి పేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని, ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



కాల్వ శ్రీరాంపూర్/ ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్:

మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి.కొంతమంది రైతులకు సేంద్రీయ ఎరువులు ఎలా వినియోగించా లో ప్రదర్శించారు.మరికొంతమంది పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో,వ్యవసాయాన్ని తక్కువ ఖర్చుతో ఎలా చేయాలో వ్యవసాయ మార్గాల గురించి,ఇంకొంత మంది తమ చిట్టి బుర్రలకు పదును పెట్టి కిడ్నీలు,ఉపిరి తిత్తులు పనితీరు వంటి నమూనాలు విద్యార్థులు స్వయంగా తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఇందులో దాదాపుగా 60 నుండి 70 ప్రాజెక్టులు ప్రదర్శించ బడ్డాయి.ముఖ్యంగా పీరియడ్ క్రాంక్ స్టిములేటర్, లైఫై,కార్బన్ ప్యూరీఫయర్, టెస్లా కాఇల్,మైక్రో స్కోప్,గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్, ఆరోగ్యం,అనారోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు,క్విజ్ బోర్డు, మైండ్ కాన్సెంట్రేషన్ గేమ్, చంద్రయాన్..3 వంటి నమూనాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అయినా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా అయాజ్, సీ ఈవో సయ్యద్ తహబిలాల్, ఎం డి జమీరుద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు కొత్తగా ఆలోచించడం నేర్చుకోవాలని, ప్రతి విషయాన్ని సృజనాత్మకంగా ఆలోచించాలని, కొత్త కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మీరు కూడా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రస్తుత సమాజంలో విజ్ఞాన శాస్త్రం లేకుండా జీవించడం చాలా కష్టం అన్నారు. ఇష్టంతో చదివి నిష్ణాతులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఫర్జానా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగారంలో పౌర హక్కుల దినోత్సవం



కాల్వ శ్రీరాంపూర్/ ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్:

మండలంలోని గంగారం గ్రామంలో స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కులం ఏదైనా అందరం కూడా సోదర భావంతో మెలుగుతున్నాం ఎక్కడా కూడా అంటరానితనం అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. గ్రామంలో ఎలాంటి కులవివక్ష అనే మాటలు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేడి అశోక్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ గారు, పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, గ్రామ రెవెన్యూ అధికారి ఎండీ అన్వర్,హెల్త్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి వార్డు సభ్యులు మిర్యాల మల్లేష్, చిక్కుల వంశీ ఆశా వర్కర్లు సుమ, శైలజ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2025 ఎస్సెస్సీ పరీక్షలకు సమగ్ర ఏర్పాట్లు

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద**



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్;

మార్చి 2025 ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. జిల్లాలో మొత్తం 7,522 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆమె పేర్కొన్నారు. వీరిలో 7,495 మంది రెగ్యులర్ (బాలురు 3,708, బాలికలు 3,787) కాగా, 27 మంది ప్రైవేట్ అభ్యర్థులు (బాలురు 18, బాలికలు 9) ఉన్నారు.మొత్తం 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అందులో 31 'బి' కేటగిరీ, 10 'సి' కేటగిరీ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు నియమించగా, 7 కస్టోడియన్లు, 6 రూట్ అధికారులు, 6 అసిస్టెంట్ రూట్ అధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులు నిర్వర్తించనున్నట్లు వివరించారు.అంతర్గత మార్కుల ధృవీకరణకు 34 బృందాలు ఏర్పాటు చేసి ఫిబ్రవరి 19 నాటికి పూర్తి చేశామని, ఫిబ్రవరి 5 నుంచి 27 వరకు పాఠశాలలు మార్కులు అప్లోడ్ చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలు లేవని తెలిపారు. ఒక పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోగా, రెండు కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత ఉన్నట్లు పేర్కొన్నారు.మొత్తం 29 ప్రభుత్వ, 12 ప్రైవేట్ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నామని, 6 కేంద్రాల్లో సీసీటీవీ సదుపాయం ఉందని తెలిపారు. ప్రశ్నపత్రాల సెట్--1 ఫిబ్రవరి 27న స్వీకరించి 28న పంపిణీ చేయగా, సెట్--2 మార్చి 6న స్వీకరించి 7న పంపిణీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు.

## విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

- జిల్లా విద్యాధికారిని జి శారద



కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్:

భౌతిక శాస్త్రంలో పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టి నోబెల్ బహుమతి పొందిన మొదటి ఆసియా వేత్తగా పేరుగాంచిన డాక్టర్ సివి రామన్ లాగా విద్యార్థులు అందరూ కూడా శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారిని జి శారద అన్నారు.మండలంలోని పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా శనివారం విజ్ఞాన శాస్త్ర పరికరాల మేళా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు.శ్రీరాంపూర్ మండల విద్యాశాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ మండలంలో పెగడపల్లి పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని దాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో ప్రతిభ ప్రదర్శిస్తూ ఆ స్థానాన్ని నిలబెడుతూ వస్తున్నారని అన్నారు. చాట్ జీ.పీ.టీ వంటి ఏ.ఐ టూల్స్ నిత్య జీవితంలో అభివృద్ధి కోసం ఉపయోగించాలని సూచించారు.ఈ సైన్స్ మేళా కుగాను భౌతిక రసాయన మరియు జీవశాస్త్రాల కు సంబంధించి సుమారు ఒక వంద వరకు బోధనోపకరణలను విద్యార్థులు ప్రదర్శించారు.సి.వి రామన్ గారి జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలని, ప్రశ్నించే తాత్వాన్ని అలవారుచుకుంటే అభివృద్ధి చెందుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వారా చారి విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర అధ్యాపకులు కే. కోటేశ్వర్ రావు, కోటి రెడ్డి మరియు జయప్రకాశ్ ను అతిథులు అభినందించారు ఈ కార్యక్రంలో పెగడపల్లి సర్పంచ్ అరెల్లి రమేష్, మాజీ ఎం. పి.పి గోపగోని సారయ్య గౌడ్ ఉపసర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు,తారుపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" ఆవిష్కరణను స్మరించుకుంటూ ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహించబడింది. శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని మరింత రగిలించింది. ఈ సందర్భంగా గాయత్రి ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ కరెస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి సైన్స్ ఫేర్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే అనేక వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆర్గానిక్ ఫార్మింగ్ ద్వారా రసాయన ఎరువుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు మరియు క్యాన్సర్ వంటి ప్రమాదాలను వివరించారు. రైన్వాటర్ హార్వెస్టింగ్ ద్వారా వర్షపు నీటిని సంరక్షించే విధానాన్ని చక్కగా తెలియజేశారు. ఉప్పునీటితో బల్బ్ వెలిగించడం ద్వారా విద్యుత్ సూత్రాలను ప్రదర్శించారు. నీటి వృథాను నివారించేందుకు వాటర్ ఓవర్ ఫ్లో అలారం నమూనాను రూపొందించారు. సెల్ టవర్ మరియు మొబైల్ నెట్‌వర్క్ వ్యవస్థ పనితీరును వివరించారు. రివర్ ఫ్లడ్ డిటెక్టర్ ద్వారా వరదలను ముందుగానే గుర్తించే విధానాన్ని చక్కగా చూపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించింది. పాఠశాల యాజమాన్యం మరియు సైన్స్ టీచర్స్ విద్యార్థులను అభినందించారు. గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

కాల్వ శ్రీరాంపూర్ /ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్:ద

మండలంలోని మల్యాల గ్రామంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి.వేద మంత్రోచ్చారణలు మధ్య భక్తుల జయజయధ్వానాల నడుమ పార్వతీ పరమేశ్వరుల వివాహ వేడుక కన్నుల పండుగ సాగాయి ఈ సందర్భంగా పురోహితులు నిట్టూరి సరిత-సతీష్ శర్మ,లచే శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా గ్రామంలోని భక్తులు శివపార్వతుల కళ్యాణానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,ఆలయ నిర్మాత ఆకనాపల్లి ప్రభావతి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాసర్ల వనజ - ఉమా రెడ్డి,లతో పాటు పలువురు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుషి సదాశివారెడ్డి,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య,సర్పంచ్ ఆరేల్లి రమేష్, పింగిలి మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలిగంటి రామచంద్రం,మాజీ సర్పంచ్ లు జక్కే రవి,లంక రాజేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ సంజీవరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు బసవత్తుల జ్ఞానేంద్ర చారి,కోశాధికారి ఉప్పు రమేష్,కార్యవర్గ సభ్యులు దోబీల శ్రీనివాస్,బొడ్డు మొగిలి ,కంది రాజబాబు,మూడెత్తుల రాజయ్య, గడ్డం సాగర్,పంజాల సురేష్,మామిడాల చెంద్ర మొగిలి, కామిడి నాగరాజు, ఎరబటి రవి,మామిడి సదయ్య, పంది రవి,తాటి శెట్టి ప్రభాకర్, పెడిమల్ల తిరుపతి,కోత్తురి రవిందర్,గడ్డం సందీప్,పిన్నింటి విష్ణువర్ధన్ రెడ్డి,ఎదుల్ల రవి, తో పాటు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలి

- డిఎంహెచ్ ఓ కె. మల్లిఖార్జున రావు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 28:

ప్రజలకు మరింత మెరుగైన సమర్థవంతంతో కూడిన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.మల్లిఖార్జున్ రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. కోమల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య సేవల నాణ్యతతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం అవుట్ పేషంట్లతో మాట్లాడి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిహెచ్సి ఇన్చార్జీ వైద్యాధికారి పవన, సీహెచ్ ఓ సీనారాణి, పిహెచ్ఎన్ సత్య, ఎల్ టి ఉదయ్ కుమార్, సుజాత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

- విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి.
- బీసీ జేఏసీ జిల్లా ఛైర్మన్ దాసరి ఉష.



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా ఛైర్మన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలోని వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలతో బీసీ జేఏసీ, సాధిక్ ఫౌండేశన్ ఆద్వర్యంలో శనివారం సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయించాలని చెఫిన సిఫారసులు సరి చేసుకోవాలని సూచించారు. 18 శాతం నిధులు ఎలా ఖర్చుపెడతారో స్పష్టత లేదన్నారు. జిల్లాల వారీగా విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైకోర్టు అద్వకేట్, సామాజిక ఉద్యమకారుడు సాదిక్ అలీ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 6 నుండి 7 శాతం వరకు బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించారని అన్నారు. రాహుల్ గాందీ, సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈనెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదిశగా తమ పోరాటం కొనసాగుతుందని, పౌర సమాజాన్ని జాగృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశంలో నల్లవెల్లి శంకర్, బుచ్చిరెడ్డి, నీతా రెడ్డి, మల్లేశం, కిరణ్, ఉమామహేశ్వర్, కుమార్, సంతోష్, రాజు, సుధాకర్, రాజేందర్, మాలిక్, అరుణ, తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించిన మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్/ఫ్రిబ్రవరి 28/ అక్షరం న్యూస్:

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆషాడపు సురేష్ తండ్రి ఆశాడపు పోచాలు ఇటీవల అనారోగ్యంతో మరణించినారు ఈ విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ఆశాడపు పోచాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం పోచాలు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు వారి వెంట స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ , ఉప సర్పంచ్ గోలి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎండి మునీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బాని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్ నాయకులు తాండ్ర సురేష్ గోవర్ధన్,గిరి, మద్దుల నరేష్ తదితరులు ఉన్నారు


## పాఠశాలలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 28:

ంండలంలోని వెల్ది మోడల్ స్కూల్ తో పాటు కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ పరిశోధనలు మానవాళి మనుగడకు ఉపయోగపడుతున్న వివరాలను విద్యార్థులు వివరించడం, వారి సైన్స్ ప్రయోగాలు అందరిని అలరిం చాయి.వెల్ది మోడల్ స్కూల్లో విద్యార్థులకు సైన్స్ క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వెల్ది మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గడ్డం జయశ్రీ, ఉపాధ్యాయులు మల్లం శ్రీధర్. ద్యావత సౌజన్యప్రియ, కోడి పాక వసంత, పోరిక పార్వతి, కట్టా రాజు, కోమల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, సురేష్, అన్నపూర్ణ, పుష్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రోబోటిక్స్ ఇన్నోవేషన్ ఛాంపియన్ షిప్ అవార్డు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 28:

రాష్ట్ర స్థాయి రోబోటిక్స్ ఇన్నోవేషన్ ఛాంపియన్ షిప్ అవార్డును వెల్ది మోడల్ స్కూల్కు చెందిన విద్యార్థినులు రాసమల్ల శాలిని, అరూరి సాక్షిత అందుకున్నారు. హైదరాబాద్ ఉప్పల్ మిని శిల్పారామంలో సోహం అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఐదవ వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్లో వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థినులు అత్యుత్తమ 3 ప్రతిభ కనబర్చి 'ఇన్నోవేషన్ ఛాంపియన్ షిప్' అవార్డును గెలుచుకున్నారు. రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ ప్రోగ్రామ్ (2025-26)లో భాగంగా నిర్వహించిన ఏడు స్థాయిల ఇన్నోవేషన్ ఛాలెంజ్లను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న శాలిని, సాక్షితను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు రావడానికి కృషి చేసిన రోబోటిక్స్ ఇన్చార్జ్ ఉపాధ్యాయులు సౌజన్యప్రియ, పార్వతి, ఎస్కార్డ్ ఉపాధ్యాయుడు బాలరాజు సేవలను అందరూ కొనియాడారు. విద్యార్థినుల విజయం పట్ల ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, మల్లం శ్రీధర్, శ్రీను, రాజు, మోహన్ రావు, రవి, గడ్డం జయశ్రీ, రుద్రమదేవి, వసంతమాధురి, లలిత, వినీల, శశికుమారి, మాలతి, సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

## స్వయంపాలన దినోత్సవం

- ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరన్యూస్:

ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని గండిమాసానిపేట పాఠశాలలో శని వారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు తోటి విద్యార్థులే విద్యార్థులకు పాఠాలుబోధించారు ప్రధాన ఉపాధ్యా యునిగా శ్రీతేజ్ ఉపాధ్యాయులుగా మమ త సరోజ మదన్ సందీప్ పిఈటిలుగా షా లింరాజు భూళి సాయి గణేష్ వ్యవహరిం చారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పా ఠశాలప్రధానోపాధ్యాయుడురాజులు బహు మతులను అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటరమణ సుభాష్ సాయిలు మురళి శివలింగం సంజీవులు ఆనంద్ రాధిక తది తరులు పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్:

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆ ఫీసర్స్ సంఘం (టి ఎన్ జి ఓస్) ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శనివారం నూతన సంవ త్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోనిటీఎన్జీవోస్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా టీఎన్జీవోస్ సెంట్రల్ అధ్యక్షుడు మా రంజగదీశ్వర్ సెంట్రల్ ప్రధానకార్యదర్శి సం యుక్తంగా ఎల్లారెడ్డి యూనిట్ కాలెండర్ ఆ విష్కరించారు ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా తరపున జిల్లా నాయకులు నారాల వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి నాగరాజు హాజ రై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఎ ల్లారెడ్డియూనిట్ తరపున టీఎన్జీవోస్ అధ్య క్షుడుఎల్ మహిపాల్ కార్యదర్శి వి శరణకు మార్ ఎంరవీందర్ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారుఅదేవిధంగా సంఘ నాయకులు రాజాగౌడ్ శంకరయ్య పాల్గొని కార్యక్రమానికి విశేష సహకారం అందించా రు ఈసందర్భంగా సెంట్రల్ అధ్యక్షుడు మా ట్లాడుతూ ఎల్లారెడ్డి యూనిట్ ఐక్యత సం ఘపట్ల నిబద్ధత అభినందనీయమని పే ర్కొంటూ ఉద్యోగులహక్కుల పరిరక్షణ సం క్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపే తం చేయాలని పిలుపునిచ్చారు సెంట్రల్ ప్ర ధాన కార్యదర్శి కేంద్రజిల్లాయూనిట్ స్థాయి ల మధ్య సమన్వయం పెంపొందించుకోవ డం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కేంద్ర జిల్లా నా యకులు యూనిట్ సభ్యులుపెద్దసంఖ్యలో పాల్గొనికార్యక్రమాన్నివిజయవంతంచేశారు

## అక్షరాలు జీవిత రథచక్రాలు

- పిల్లలకు అక్షరాభ్యాసం
- 56వ డివిజన్ కార్పోరేటర్ శాంతి ప్రియ.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ - :

నేర్చుకునే అక్షరాలు జీవిత రథ చక్రాలు అని 56వ డివిజన్ కార్పోరేటర్ శాంతిప్రియ అన్నారు. జిఆర్ బస్తీ-2అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన శాంతిప్రియ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు చదువులు నేర్పించే క్రమంలో అంగన్ వాడీ టీచర్లు ఓపికతో ముందుకు సాగాలని, వారికి అంగన్ వాడీ కేంద్రాల వద్ద చక్కటి వాతావరణాన్ని అందించాలని, పౌష్టికాహారం మెనూ ప్రకారం ఇవ్వాలని అన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి వారి ఆటపాటలు చూసి మురిసిపోయారు. ప్రతీ నెలా నాల్గవ శనివారం అంగన్ వాడీ కేంద్రంలో క్రమం తప్పకుండా ఇసిసి ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయం అని, ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులను కూడా భాగస్వామ్యం చేయడం బాగుందన్నారు. నెల రోజుల పాటు అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులు నేర్చుకున్న అంశాలను వారితోనే చెప్పించి పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కార్పోరేటర్ శాంతిప్రియ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింత వినూత్నంగా చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, సెంటర్ టీచర్ జుబేదా బేగంతో పాటు అంగన్వాడీ టీచర్లు గౌసియా బౌగం, రాజమణి, సూజత, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో అంతర్రాష్ట్ర దొంగనోట్ల

# ముఠా అరెస్ట్: రూ. 5.98 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

- **12 మంది నిందితుల అరెస్ట్, మూడు కార్లు సీజ్.. కేసు వివరాలు వెల్లడించిన ఏసీపీ ఆర్.ప్రకాష్**

మంచిర్యాల జిల్లా /లక్షెట్టిపేట /ఫిబ్రవరి 28 /అక్షరం న్యూస్ –

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 5,98,500 విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 12 మందిని



అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

### కేసు నేపథ్యం మరియు విచారణ:

ఈ నెల 25న లక్షెట్టిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో నిందితులు రూ. 1,500 విలువైన పెట్రోల్ నింపించుకొని, మూడు నకిలీ రూ. 500 నోట్లను ఇచ్చారు. బంక్ సిబ్బంది ఆ నోట్లను గమనించగా, మూడింటిపై ఒకే సీరియల్ నంబర్ (9ఖీఎ 230854) ఉండటంతో అనుమానం వచ్చి మేనేజర్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు.



### దర్యాప్తులో వెల్లడైన నిజాలు:

మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ పర్యవేక్షణలో లక్షెట్టిపేట సీఐ డి. రమణమూర్తి, ఎస్ఐ జి. సురేష్ మరియు బృందం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ఏ-1 నుండి ఏ-6 వరకు కాకినాడకు వెళ్లి అక్కడి ఏ-13, ఏ-14 (రాము, రవి) అనే వ్యక్తుల వద్ద నుండి సుమారు రూ. 6 లక్షల నకిలీ కరెన్సీని సేకరించినట్లు విచారణలో తెలిసింది. ఈ నోట్లను లక్షెట్టిపేట మరియు పరిసర ప్రాంతాల్లో చలామణి చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకుని, నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 5,98,500 నకిలీ నోట్లతో పాటు, నేరానికి ఉపయోగించిన మూడు వాహనాలను సీజ్ చేశారు.



### అరెస్టయిన నిందితులు:

ముఖ్య నిందితులు కానుగంటి క్రాంతి (ఏ-1), గాడిగొప్పుల రవీందర్ (ఏ-2), తాండ్ర ప్రకాష్ (ఏ-3), కోన మధుకర్ (ఏ-4)తో పాటు మరో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన వారు. పరారీలో ఉన్న కాకినాడకు చెందిన రాము, రవి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

### అధికారుల అభినందన:

క్లిష్టమైన ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ డి. రమణమూర్తి, ఎస్ఐ జి. సురేష్, ఎస్ఐ తహసీనుద్దీన్ మరియు పోలీస్ సిబ్బందిని ఏసీపీ మరియు డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# జాతీయశాస్త్ర దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరం న్యూస్: నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త సర్ సివి రామన్ జ్ఞాపకార్థం ఫిబ్ర వరి 28వ తేదీనజరుపుకునే జాతీయ శాస్త్ర దినోత్సవంసందర్భంగా తెలంగాణ గురుకు ల సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ /కళాశాలలో శనివారం ఘనంగా సైన్స్ ఫె యిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కా ర్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయం గా రూపొందించినవివిధశాస్త్రీయ నమూనా లను ప్రదర్శించారు ప్రతి నమూనా వెనుక విద్యార్థులకు కృషి శ్రమ పట్ల ఉన్న విరిచి స్పష్టంగా కనిపి ంచింది భారతీయ జాతీ య పతాకం నేపథ్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శన దేశభక్తి శాస్త్రీయ స్ఫూర్తిని ఒకే వేది కపై చాటింది విద్యార్థులు కాలుష్య నియం త్రణ నగర అభివృద్ధి పై ప్రాజెక్టును రూపొం దించి సోలార్ ప్యానెల్ కర్మాగారాల కాలు ష్యం రహదారులు పర్యావరణ సమర్థంగా చిత్రీకరించారుపొగలు వెలువడే కర్మాగారం నమూనా కాలుష్యప్రమాదాన్ని కళ్లకు కట్టిం ది విద్యార్థులు సర్ సివి రామన్ పరిశోధన స్ఫూర్తితో కాంతి విక్షేపణ సూత్రాన్ని ఆచర ణలో చూపించారుతెల్లనికాంతి వివిధ రం గులుగా విడిపోవడం స్వయంగా నిర్మించిన పరికరాల ద్వారా స్పష్టంగా ప్రదర్శించారు మైండ్ కాన్సన్ట్రేషన్ గేమ్ కూడా ప్రత్యేక ఆ సక్తిని రేకెత్తించిందిఇదిమెదడుఏకాగ్రత శ్రు తి శక్తి శాస్త్రీయ ఆలోచన సామర్థ్యాన్ని పరి క్షించే నమూనా సాధారణ విద్యుత్ సర్కిల్ సూత్రాలను ఉపయోగించి నిర్మించిన ఈ గే మ్ విద్యార్థులసృజనాత్మకతనిదర్శనం దొం గతనం హెచ్చరికపరికరం వినూత్నమైన ఆ లోచనలతో విద్యార్థులు తయారు చేసిన గి ఫ్ట్ అలారం పరికరం అందరిని ఆశ్చర్యపరి చింది సాధారణ విద్యుత్ సర్కిల్ సెన్సార్ సూత్రాలుఉపయోగించిరూపొందించిన ఈ పరికరం అనధికారప్రవేశాన్నిగుర్తించి హెచ్చ రికను వినిపిస్తుంది ఇది గృహ భద్రత సమ స్యకు విద్యార్థులు ఆలోచించిన తెలివైన ప రిష్కారం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగేశ్వరరావు ప్రతి ప్రాజెక్టు ను సునిచితంగా పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఎంత గొప్ప గా శాస్త్రీయ నమూనాలు రూపొందించడం నిజంగా గర్వకారణం అని నేటి పిల్లలే రేప టి శాస్త్రవేత్తలని అభినందించారు ఈ కార్య క్రమంలో పాఠశాల/కళాశాల బోధన బోధనే తర సిబ్బంది విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.





# శ్రీరామనవమి ఉత్సవాలకు ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ – :

మార్చి 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రేపు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు.

ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.



అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల వసతి కోసం ఆన్‌లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఎల్లారెడ్డిలో అరైవ్ అలైవ్ కార్యక్రమం

- **రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిం చిన ఎస్ ఐ2 : సుబ్రహ్మణ్యం చారి**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్ :అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి ప్రయాణ ప్రాం గణంలో ఎల్లారెడ్డి ఎస్సై2సుబ్రహ్మణ్యం చా రి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రయాణికు లకుఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంరోడ్డుప్రమాదాలను తగ్గిం చడమే లక్ష్యంగాతీసుకున్న ముఖ్యమైన చ ర్యగాపేర్కొన్నారురోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు దెబ్బతింటున్నాయని ప్రతిరో జు జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టు కొని ప్రజల్లో భద్రతపై తప్పని సరిగా అవ గాహన పెరగాలని ఆయన సూచించారు మద్యం సేవించి వాహనం నడపడం రాంగ్ సైడ్ డ్రైవింగ్ సిగ్నల్ జంపింగ్ వంటి నిర్ల క్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణా లని సూచించారు ట్రాఫిక్ నిబంధనలను త ప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని ట్రా ఫిక్ నియమాలు పాటించనివారిపై కఠిన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హెడ్ కాని స్టేబుల్ మధుసూదన్ రెడ్డి కానిస్టేబుళ్లు సా యికుమార్ ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొ న్నారు

## 2వ వార్డులో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉ న్న చెట్ల కొమ్మల తొలగింపు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్ :

ఎల్లారెడ్డి మున్సిపల్ పరి ధిలోని 2వ వార్డ్ ప్రియా టాకీస్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలకుఆనుకొని ఉన్న చెట్ల కొ మ్మలు పెరగడం వల్ల తరచూ వైర్లు తెగిపో వడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్ర జలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ సమస్యపై వెంటనే స్పందించిన 2వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసా గర్ శనివారంవిద్యుత్ అధికారులతో కలిసి జెసిబి సహాయంతో దగ్గరుండి మరి పిచ్చి మొక్కలను చెట్ల కొమ్మలను తొలగించి విరి గిపోయిన కరెంటుస్తంభాలస్థానంలో నూత న స్తంభాలను ఏర్పాటుచేసినూతన విద్యు త్ లైన్ ను పునరుద్ధరించారుఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులుమంచిర్యాల వి ద్యాసాగర్ కాలభైరవ స్వామిగుడి చైర్మన్ చింతల శంకర్ పాషా నారాయణ మల్లేష్ సుజిత్ జక్కుల సంతోష్ విద్యుత్ సిబ్బంది అరుణ్ ప్రేమ్ సంతోష్ లైన్మెన్ శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశా లలోశనివారంజాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా స ర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులుఅర్పించారు అనం తరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారా యణ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రంలో ఉన్న టువంటి గొప్పతనాన్ని వివరిస్తూ ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రత్యేకతలను నైపుణ్యాలను వివరించి విద్యార్థులు కూడా పరిశోధనల వైపు మరలి ఉజ్వల భవిష్యత్తును పొందా లని తెలిపారువిజ్ఞానదినోత్సవం సందర్భం గా విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాస పో టీలను నిర్వహించిబహుమతులను అంద జేశారు కార్యక్రమంలో భాగంగాకళాశాల వి ద్యార్థి అరుణ్ కుమార్ సెన్సార్ అద్దాలను తయారుచేసి కండ్లు లేని వారు సెన్సార్ అ ద్దాలను ఉపయోగించడం వల్ల కలిగే లా భాలను వివరించాడు ఈ కార్యక్రమంలో క ళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాం త్ ఐకేసి సమన్వయకర్త డాక్టర్ వి శంకర య్య ఎన్ ఎస్ ఎస్ విభాగం అధిపతులు చంద్రకాంత్ రాణి డాక్టర్ గోదావరి డాక్టర్ గంగారెడ్డి డాక్టర్ సిద్దు రాజు శశిధర్ సంతో ష్ రెడ్డి సంగీత కీర్తి స్వప్న దశరథ్ మహ మూద్ తదితరులు అధ్యాపకేతర బృందం కళాశాలకుచెందినవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

- వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం
- నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్
- గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన



వ్యూహం ఫలించింది. దాంతో సంజూ, అభిషేక్ శర్మనే ఓపెనర్లుగా కొనసాగనున్నారు. ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనుండగా.. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. జింబాబ్వే మ్యాచ్ తరహాలో టాప్-6 బ్యాటర్లు చెలరేగితే.. టీమిండియాకు తిరుగుండదు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ లోయరార్డర్‌లో ఆడనున్నారు. బౌలింగ్‌లో విఫలమవుతున్న శివమ్ దూబేను తప్పించాలనుకుంటే రింకూ సింగ్ తుది జట్టులోకి వస్తాడు. కానీ ఈ సాహసం టీమిండియా చేయకపోవచ్చు. ఇక బౌలింగ్‌లో బుమ్రా సూపర్ ఫామ్ భారత్‌కు కలిసొచ్చే అంశం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ, అక్షర్ పటేల్‌తో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడం వెస్టిండీస్‌కు పెద్ద సవాలే. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నారు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

- సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు
- కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం



సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాఖజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్?ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్? సెమీస్? రేస్?లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్?లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్?కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్?రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్?లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్?లో అదరగొట్టిన విల్ జాక్స్?కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్?గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్?రౌడండర్ షేన్ వాట్సన్ టాప్?లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్?లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్?లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్?గా 40 ఓవర్ల మ్యాచ్? (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్?కప్?లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్?గా భారత్- పాక్ మ్యాచ్?తో సమంగా నిలిచింది. ఇదే సీజన్?లో శ్రీలంక వేదికగా ఇటీవల జరిగిన భారత్- పాక్? మ్యాచ్?లోనూ స్పిన్నర్లు 31 ఓవర్లు బౌలింగ్ చేశారు. అలాగే ఈ టోర్నీలోనే శ్రీలంక-న్యూజిలాండ్ మ్యాచ్?లోనూ 30 ఓవర్లు స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. అంటే ఈ ఎడిషన్?లోనే మూడు మ్యాచ్?ల్లో 30పై చిలుకు ఓవర్లను స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. లక్ష్య ఛేదనలో చివరి 18 బంతుల్లో ఇంగ్లండ్ విజయానికి 43 పరుగులు అవసరమయ్యాయి. పిచ్ స్లోగా ఉండటంతో న్యూజిలాండ్ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ గ్లేన్ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్‌లో రెహాన్ అహ్మద్ సిక్సర్ బాదగా.. విల్ జాక్స్ 6, 4, 4తో 22 పరుగులు పిండుకొని మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. క్రీజులో ఇద్దరు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉండగా ఆఫ్ స్పిన్నర్ అయిన విల్ జాక్స్‌తో బౌలింగ్ చేయించి న్యూజిలాండ్ మూల్యం చెల్లించుకుంది. ఒకే ఓవర్‌లో 22 పరుగులు రావడంతో ఇంగ్లండ్ ఈజీగా మిగిలిన పరుగులను చేసి విజయాన్నందుకుంది. ఇంగ్లండ్ విజయంతో పాకిస్థాన్ సెమీస్ ఆశలు సజీవంగా ఉన్నాయి. శ్రీలంకతో శనివారం జరిగే తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో మెరుగైన రన్‌రేట్‌తో విజయం సాధిస్తే పాకిస్థాన్‌కు సెమీస్ బెర్త్ దక్కుతుంది. న్యూజిలాండ్ రన్‌రేట్ మెరుగ్గా ఉన్న నేపథ్యంలో ఆ జట్టుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

## జట్టులో చేరనున్న రింకు సింగ్

టీమ్ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్?గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్?లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్?చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్?కప్?లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్?తో మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్?చంద్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్?పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు.రింకు తండ్రి ఖాన్?చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి ఖాన్?చంద్ చాలా కృషి చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెట?పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు సపోర్ట్?గా నిలిచారు. మరోవైపు టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, రింకు సింగ్ తండ్రి మరణంపై స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని అన్నాడు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డానని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నాడు.గతేడాది జూన్? 8న సమాజ్?వాది పార్టీ ఎంపీ ప్రియ సరోజ్?తో రింకు సింగ్ నిశ్చితార్థం జరిగింది. వీరిద్దరు ప్రేమించు కొని పెద్దల అంగీకారంతో పెళ్లి కుదుర్చుకున్నారు.

## పౌర హక్కుల దినోత్సవం



కరీంనగర్/ చిగురుమామిడి ఫిబ్రవరి 28(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం అంబేద్కర్ భవన ఆవరణం లో దళిత నాయకులు మంద శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సన్నిల కవిత వెంకటేష్ ఎంపీడీవో విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు .అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి ఆర్ఐ నాగరాజు వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్ మంద శ్రీనివాస్ మానస సురేష్ శ్రీనివాస్ వార్డెన్ మహేందర్ రెడ్డి జిపిఓ బాలయ్య శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సంపత్, దళిత సంఘాల నాయకులు ముత్తయ్య నాగయ్య వివిధ సంఘాల కుల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో ఫ్యాన్స్‌కి ఎంట్రీ ఫ్రీ..!




ఐపీఎల్, టీ20, వరల్డ్ కప్ మ్యాచ్‌లు చూసే క్రికెట్ అభిమానులతో పాటు సినీ స్టార్స్ ఫ్యాన్స్‌కి మరో గుడ్ న్యూస్. వెండితెరపై హీరోలుగా కనిపించే సినిమా హీరోలు అంతా కలిసి ప్రతీ సంవత్సరం సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పేరుతో గ్రౌండ్‌లో కనిపిస్తారు. ఏటా జరిగినట్లుగానే ఈసారి కూడా సీసీఎల్ ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం మధురవాడ ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో ఈనెల 28, మార్చి 1 వ తేదీల్లో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రముఖ సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ తెలిపారు. ఈసందర్భంగా మరోసారి సినీ స్టార్స్ అందరిని చూడటానకి అభిమానులు సిద్ధం కావాలని, స్టార్ జట్లలో ఏ టీమ్ లీగ్ విజేతగా నిలుస్తుందో చూడాలని సినీ హీరోలు పిలుపునిచ్చారు. సినిమాల్లో కనిపిస్తూ ప్రేక్షకుల్ని మెప్పించే టాలీవుడ్ హీరోలు, నటులు తెరపైనే కాదు రియల్ లైఫ్‌లో కూడా హీరోల్లాగానే పేరు తెచ్చుకుంటున్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పేరుతో టాలీవుడ్‌కి చెందిన యంగ్ హీరోలు, నటులు అంతా కలిసి క్రికెట్ మ్యాచ్‌లు ఆడతారు. అయితే ఇది అభిమానుల్ని రంజిపజేయడంతో పాటు ఈ మ్యాచ్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువు, సీఎం సహాయ నిధి, దాతృత్వ కార్యక్రమాలకు వినియోగిస్తారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా విశాఖపట్నంలో ఈ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ శనివారం నుంచి జరగనుంది. దీంతో వైజాగ్ సిటీ మరోసారి సినిమా అభిమానులు, క్రికెట్ ఫ్యాన్స్‌కి వేదికగా మారబోతోంది. అయితే ఓ మంచి ఉద్దేశంతో సినీ నటులు చేపడుతున్నఈ క్రీడా సంబరాన్ని ఈసారి బాగా నిర్వహించి అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్ గా విశాఖను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈనెల 28 నుండి మార్చి 1వ తేది వరకు అంటే రెండు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. సెలబ్రిటీ లీగ్ ను వీక్షించే అవకాశాన్ని విశాఖ ప్రజలు ఉచితంగా తిలకించే వినియోగించుకోవాలని కోరారు.హోటల్ డాల్ఫిన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా హీరోలు సుధీర్ బాబు, ఓంకారం, అశ్విన్ బాబు, అయ్యప్ప శర్మ, ప్రిన్స్, ఖయ్యూం, ప్రభు, ఈటీవీ ప్రభాకర్, నిఖిల్, సామ్రాట్, నందకిషోర్ నందకిషోర్, పవన్ సాయి, సాంబతో కలిసి క్రికెట్ పోటీల వివరాలను వెల్లడించారు.టాలీవుడ్ నటులు, టీవీ నటులతో రెండేసి టీంలు.. పోలీసులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులతో ఒక్కో టీం చొప్పున మొత్తం 7 టీంల నుంచి 110 సెలబ్రిటీలు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ క్రికెట్ పోటీల నిర్వహణలో వెన్నంటి ఉండి నడిపిస్తున్న ఎమ్మెల్యే గంటా సూచనతో ఉచిత ప్రవేశం కల్పించాలని నిర్ణయించామని తెలియజేశారు. ఐపీఎల్ తరహాలో సెలబ్రిటీ మ్యాచ్ లను డిజైన్ చేశామన్నారు. టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోస్టర్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు. సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ, నగర పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్ ఎంతగానో సహకరిస్తున్నారని తెలియజేశారు. మొదటి రోజు మూడు టీములు, తలపడతాయని తెలిపారు.

## హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల



అన్ను మరియు వాసవి గణేషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం. నా నిజ జీవితంలో నేను చూసిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాను. యువతకు కావాల్సిన హుషారును ఇస్తూనే, ఒక సరికొత్త థ్రిల్‌ను ఈ సినిమా పంచుతుంది' అని తెలిపారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. 'సినిమా ప్రథమార్ధం అంతా యూత్‌ఫుల్ కంటెంట్‌తో ఎంట్టంల్గ÷న్ చేస్తే, ద్వితీయార్థంలో ఒక మెచ్యూర్డ్ పాయింట్ ఉంటుంది. సమాజంలో బాధ్యతాయుతమైన విషయాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూశాక ఒక బాధ్యతను గుర్తిస్తారు. నటీనటులందరూ చాలా సహజంగా నటించారు. కచ్చితంగా ఇది పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో అన్ను, వాసవి గణెళిషన్‌లతో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం




బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హామ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.




# విష్ణు విన్యాసం మూవీ లీక్

### అందుకే త్వరగా విడుదల చేశాం

'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఆయన కథానాయకుడిగా యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. నయన్ సారిక కథానాయిక. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ చక్కటి వినోదాన్ని పంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ఎ÷-లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు.నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.







## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

కరీంనగర్/ చిగురుమామిడి /ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు అనేక రకాల సైన్స్ ప్రాజెక్ట్స్ తయారు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను పనితీరును వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ భారతీయ ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ 28 ఫిబ్రవరి 1928 రోజు రామన్ ఎఫెక్ట్ కనిపెట్టి మన భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తం చేశాడు దానికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ రోజున జాతీయ సైన్స్ దినోత్సవశీ జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. పిల్లలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప సైంటిస్టులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల. రమ్య. సమత. సంధ్య. శైలజ. సుస్మిత. రాధిక. జరీనా బేగం. షాజహాన. చాందిని మాలిక్. సంగీత కుజూర్. ఎలిజబెత్ లక్రా జ్యోతి ప్రవకులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609